

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రజలకు అండగా నిలవండి : మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, అక్టోబర్16ప్రభాతవార్త:** తీవ్ర తుఫాన్ నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని పెన్నా పరివాహక గ్రామాలు, వాగులకు సమీపంలో ఉండే కాలనీల్లో నివసించే ప్రజలకు వైసిపి నాయకులు , కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అండగా నిలవాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. తుఫాన్ కారణంగా శనివారం నుండి కురుస్తున్న వర్షాలతో పెన్నా పరివాహక ప్రాంతాలు, వాగుల్లో ఉధృతంగా నీరు ప్రవహిస్తోందని అధికారులు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారని, వారికి పార్టీ తరపున అండగా నిలవాలన్నారు. మరో 48గంటల పాటు తీవ్ర ర్షాలు కురవనున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను కోరారు. నియోజకవర్గ పరిధిలోని వాగుల వద్ద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల వలన ఎవరూ ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసులకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ప్రనజలకు అండగా నిలిచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదు



**వెంకటాచలం అక్టోబర్ 16 ప్రభాతవార్త** గిరిజన కుటుంబాలకు అన్యాయం జరిగితే సహించేలేదని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలో జగన్న కాలనీని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుదవారం పరిశీలించారు. కాలనీలోని గిరిజలకు నిర్మించి గృహలను నాశింకంగా ఉన్నాయని వర్షాకాలంలో ఉరవడంతో గృహలను పరిశీలించిన సోమిరెడ్డి అదికారులపై ఇళ్ల నిర్మించి కాంట్రాక్టులపై అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ .ఒక్క లబ్దిదారులు నుంచి 30000 వేలు నుంచి 50 వేలు రూపాయాలు వసూలు చేసి గిరిజన ఇళ్ల నాశిరకంగా నిర్మించి వారిపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.కాలనీ సదును పేరుతో 20 లక్షలు డ్రా చేశారని ప్రతి ఇళ్లు నీటిలో మునిగిందని,దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.కోట్లు రూపాయలు అవనీతి జరిగిందని పేదల పేరుతో బారీ దోపిడికి పాల్పడి వ్యక్తులకు విడిచి పెట్టే ప్రశక్తే లేదన్నారు.పూనాదులు సరిగా నిర్మించలేదన్నారు.స్టీల్ సిమెంట్ తక్కువ మోతదుతో వేయడంతో ఇళ్లు వర్షా కాలం ఊరుస్తు న్నాయన్నారు. జగనన్న కాలనీలో జరిగిన అవనీతిపై విచారణ జరిపి బాద్యులుపై కేసు నమోదు చేస్తామన్నారు. మురుగు దోడ్లు కనీసం దారుణంగా నిర్మించారని మండి పడ్డారు. తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడివో డి,కల్పన,అన్ని శాఖలదికారులు నాయకులు దశరద నాగేంద్ర ప్రసాద్,బోమ్మి సురేంద్ర సండి రమేష్ మందల మోహన్,బత్తల రాఘురామయ్య,పఠాన్ ఖ్యాయమ్‌ఖాన్ తదితరులు పాల్గోన్నారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన మేయర్ స్రవంతి జయవర్ధన్

### సొంత ఇంటిలానే అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని రంగనాయకుల పేట పి.ఎన్.ఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని బుధవారం నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ సందర్శించి,అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సైందర్భంగా మేయర్ మాట్లాడుతూ రెండు రోజుల నుండి ఆగకుండా కురుస్తున్న వర్షాలకారణంగా లోతట్టు ప్రాంతాలో ఉన్న ప్రజలను ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రానికి సురక్షితంగా తరలించామని తెలిపారు.రంగనాయకుల పేట పి.ఎన్.ఆర్ స్కూల్ లో 50 కుటుంబాలను ఇక్కడికి తీసుకుని రావడం జరిగిందని,మొత్తం 13 పునరావాస కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా వారి సొంత ఇంటి లో ఉన్నటుగానే అన్ని ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించామని వివరించారు.ప్రతి పునరావాస కేంద్రంలో భోజన ఏర్పాట్లతో పాటు,మెడికల్ కి సంబంధించి ఒక ఎ.ఎన్.ఎమ్, ప్రాథమికంగా అవసరమయ్యే మందులను కూడా ఏర్పాటు చేసి పంపిణి చేశామని పేర్కొన్నారు.బుధవారం రాత్రి తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలియజేస్తున్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని తెలియజేశారు.

## జడ్పి చైర్ పర్సన్‌ని కలిసిన డిపిఓ శ్రీధర్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా జిల్లా పంచాయితీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. శ్రీధర్ రెడ్డి బుధవారం అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల పై చర్చించారు.

## మన్నేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కందుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం రాళ్ళపాడు ప్రాజెక్టుకు ప్రస్తుతం 12 అడుగుల మేర నీరు చేరింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నీటి మట్టం పెరిగి అధికారులు నీరు కిందకు విడుదల చేసే అవకాశం ఉంది. కావున ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలియజేశారు. కావున మన్నేరు వాగు ప్రవహించే ఇరువైపులా ఉండే గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రిపూట మన్నేరు ప్రవాహ ప్రాంతాలకు ఎవరు వెళ్లరాదని, మన్నేరు ప్రవహించే బ్రిడ్జిలు దాటే ప్రయత్నం చేయరాదని ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అన్నవితరణ



**నెల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు ఇందిరమ్మ కాలనీ, వెంకటేశ్వరపురంలోని గాంధీ గిరిజన కాలనీలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులతో కలిసి 1000 మందికి బుధవారం తుఫాన్ బాధితులకు ఆహార పొట్లాలు, మంచినీరు ప్యాకెట్లు రెడ్ క్రాస్ చైర్మన్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు రెడ్ క్రాస్ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. 1000 మంది తుఫాన్ బాధితులు పేదలకు, ఆహార పొట్లాలు, మంచినీరు ప్యాకెట్లు అందిస్తున్నామని తెలిపారు. అవసరమైతే రానున్న రెండు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరికొన్ని ప్రాంతాల్లో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ట్రెజరర్ సురేష్ జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు మలిరెడ్డి కోటారెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కన్వీనర్ అజయ్ బాబు, జూనియర్ రెడ్ క్రాస్ కోకన్వీనర్ సురేఖ, రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడే సీసీ రోడ్డుకు శంఖుస్థాపన

**వలేటివారిపాలెం అక్టోబరు 16, ప్రభాతవార్త** మండలంలోని బడేవారిపాలెం, పోకూరు, శాఖవరం గ్రామాల్లో గురువారం సీసీ రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని భూమిపూజచేయనున్నారు.

## నేడు కూడా పాఠశాలలకు సెలవు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా గురువారం కూడా పాఠశాలలకు, అంగన్వాడీలకు, జూనియర్ కళాశాలకు జిల్లా కలెక్టర్ ఆనంద్ సెలవు ప్రకటించారు. నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యగా పాఠశాలలకు అంగన్‌వాడీలకు జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఎవరైనా సెలవులు ఉల్లంగించి పాఠశాలలు నడుపుతున్న వారిపై తగు చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.

## మరో 24 గంటలు పాటు అప్రమత్తంగా ఉండాలి

### మత్స్యకారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీకృష్ణకాంత్

### మైపాడు సముద్రతీరాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**ఇందుకూరుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త** మరో 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరు వేటకు వెళ్లొద్దని జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ మత్స్యకారులకు సూచించారు. బుధవారం మండలంలోని మైపాడు సముద్రతీరంలో కలెక్టర్, ఎస్పీ పర్యటించి స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రంలో ఎవరు వేటకు వెళ్లరాదని, మరో 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో జలదంకి, కావలిలో అత్యధికంగా వర్షపాతం నమోదైనట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనం, తాగునీరు, మందులు మొదలైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరు అధైర్యపడొద్దని, జనజీవనానికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ పెన్నా నది పరివాహక ప్రాంతంలో కట్టలు బలహీనంగా ఉన్న చోట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతో పోలీసు అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాజ్‌వేల వద్ద పోలీసు పహారా ఉంచినట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ ఈ రెండు రోజులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అనంతరం గంగపట్నంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. పునరావాస కేంద్రంలోని ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. భోజనం, మందులు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. బకింగ్ హోమ్ కాలువ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ నాగసంతోష్, అనూష, సీఐ సుధాకర్‌రెడ్డి, మండల తహశీల్దార్, ఎస్సై నాగార్జున రెడ్డి, స్థానిక నాయకులు కొండూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి పారుదలకు అన్ని డివిజన్లలో ప్రత్యేక చర్యలు

### పునరావాస బాధితులకు మెరుగైన సదుపాయాలు

### కమిషనర్ సూర్య తేజ





**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 16,ప్రభాతవార్త :** నెల్లూరు నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు రోడ్లపై లోతట్టు ప్రాంతాల్లోని జనావాసాల్లోకి చేరకుండా అవసరమైన అన్ని చర్యలను నిర్విఘ్నంగా చేపడుతున్నామని అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజల జీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు.నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో కార్పొరేషన్ వివిధ విభాగాల అధికారులతో కలిసి జరుగుతున్న సహాయక చర్యలను కమిషనర్ బుధవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జెసిబి వాహనాల సహాయంతో నగర వ్యాప్తంగా జరుగుతన్న డ్రైన్ కాలువల పూడికతీత,ప్రధాన కాలువల ద్వారా వర్షపు నీటి పారుదలకు చేపట్టిన పూడికతీత వనులను కొనసాగిస్తూనే ఉన్నామని చెప్పారు.నగరవ్యాప్తంగా ఉన్న పెద్ద హోర్డింగులను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల ఆధ్వర్యంలో గుర్తించి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న వాటిని తొలగించామని,ఏ ప్రాంతంలో కూడా హోర్డింగుల వలన ప్రాణ,ఆస్తి నష్టాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రకటించారు.నగర పాలక సంస్థ సూచించిన నిబంధనలను ఉల్లంఘించి మురుగునీటి కాలువలపై నిర్మించిన ర్యాంపులు,మెట్లు ఇతర నిర్మాణాలను తొలగించామని కమిషనర్ తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా నగర వ్యాప్తంగా విద్యుత్ తీగలకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను గుర్తించి.నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు వారిని తరలిస్తున్నామని,బాధిత ప్రజలకు కేంద్రాల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలియజేశారు.రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలలో ప్రజలకు తాగునీరు, ఆహారం,విద్యుత్ సౌకర్యం,ఫ్యాన్లు,పారిశుధ్యం తదితర సదుపాయాలను కల్పించి బాధిత ప్రజలకు అవసరమైన అన్ని చర్యలను ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నామని కమిషనర్ వెల్లడించారు. మునకప్రాంతాలలోని ప్రజలు వర్షాల నేపథ్యంలో స్థానికంగా ఏమైనా సమస్యలు ఏర్పడితే 0861 2356777,0861 2316777 నెంబర్లకు సమాచారం అందించి నగర పాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని కమిషనర్ సూచించారు.ప్రజలంతా వర్షాలకు ఇండ్లలోనే ఉండి రక్షణ పొందాలని,అత్యవసర సమయాల్లో మాత్రమే బయట సంచరించాలని కమిషనర్ సూచించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్ కి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే తగిన సహాయ చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ స్పష్టం చేసారు.

## సిద్ధంగా 674 మంది 124 బృందాలు



**నెల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త-వైద్యం** నేడు వాయుగుండం తీరం దాటుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో సూళ్లూరుపేటకి 674మంది ఉద్యోగులను, 124 బృందాలుగా విభజించి తక్షణ చర్యలు చేపట్టేందుకు సూళ్లూరుపేటకు పంపించి ఎలాంటి అంతరాయమైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ కే.సంతోషరావు బుధవారం నెల్లూరు నగరంలోని విద్యుత్ భవన్ నుండి, జిల్లాలోని అధికారులతో సంతోషరావు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయుగుండం తీరం దాటుతుందన్న హెచ్చరికల నేపథ్యంలో 120 బ్యాచ్‌లు రెడీగా ఉన్నాయని 674 మంది వర్కర్స్ ఉన్నాయని వారినందరిని ఈ రాత్రికి సూళ్లూరుపేటకు వెళ్లాల్సిందిగా ఆదేశాల ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి విద్యుత్ పనులు చేయాలని తెలిపారు. యాక్సిడెంట్స్ జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కూడా తెలియజేశారు. విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరు నిర్ధేశించిన హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలని, సిబ్బందికి సెలవులను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. విద్యుత్ విషయాలలో జాగ్రత్తలు పాటించాలని తడిచేత్తో విద్యుత్ పరికరాలను తాకవద్దని ఎక్కడైనా పోల్స్ పడినా విద్యుత్ లైన్స్ తెగిపడిన మీ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, రైతులు ఎవరు తడి చేత్తో మోటారు స్టాటర్ ఆన్ చేయవద్దని తెలిపారు. తడిచేత్తో ఇంటిలో ఉన్న స్విచ్ బోర్డులను కూడా ముట్టుకోవద్దని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ పరంగా ఏ సమస్య వచ్చినా వెంటనే కంట్రోల్ రూమ్స్‌కు గాని, టోల్ ఫ్రీ నెంబర్స్ 1912, 1800425155333, వాట్సప్ నెంబరు 9133331912కు తెలియజేయాలన్నారు. మెటీరియల్ అంత అందుబాటులో ఉందన్నారు. ప్రతి ఉద్యోగి అధికారులు ఫోన్ చేసిన వెంటనే కమ్యూనికేషన్‌లో ఉండాలని, ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్‌ఛార్జింగ్ ఫుల్ చేసి ఉంచుకోవాలన్నారు. వర్షాలు తగ్గే వరకు ప్రతి ఒక్క సబ్ స్టేషన్‌లో ఇద్దరిని మాత్రమే ఉంచి మిగిలిన ఇద్దరిని అత్యవసర సేవలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. రోప్స్, డ్రిల్లింగ్ మిషన్‌లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ శేషాద్రి, బాలచంద్ర, సోమశేఖర్‌రెడ్డి, శ్రీధర్, పరందామయ్య, సుధాకర్, రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ అశోక్, అల్తాఫ్, మునీంద్ర పాల్గొన్నారు.

## నూతన మద్యం దుకాణాలు ప్రారంభం

### తొలిరోజు 50 శాతానికి పైగా ఏర్పాటు

### వాటా కోరుతున్న తెలుగు తమ్ముళ్లు

### పాత రేట్లకే మద్యం విక్రయాలు




**నెల్లూరు క్రైం, అక్టోబర్ 16, ప్రభాతవార్త** నూతన మద్యం పాలసీలో భాగంగా బుధవారం నుండి జిల్లాలో ప్రైవేట్ మద్యం దుకాణాల ఏర్పాటు ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా 182 మద్యం దుకాణాల ఏర్పాటుకు అధికారులు లైసెన్సులు జారీ చేయగా సగానికి పైగా దుకాణాలు ఏర్పాటు పూర్తి అయింది. నరసింహకొండ సమీపంలోని మద్యం డిపో నుండి 100 దుకాణాలకు పైబడి బుధవారం నాటికి కొనుగోలు పూర్తయినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. దీన్ని బట్టి జిల్లా వ్యాప్తంగా వందకు పైగా దుకాణాల ఏర్పాటు బుధవారం సాయంత్రానికి పూర్తయి ఉంటుందని అధికారులు ఒక అంచనాకు వచ్చారు. కొన్ని చోట్ల అద్దెకు షాపులు లభించకపోవడంతో నూతన దుకాణాలు ఏర్పాటు ఆలస్యం జరిగింది. దీనికి తోడు జిల్లాలో అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో మద్యం దుకాణాల ఏర్పాటుకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. మరి కొన్ని చోట్ల స్థానిక అధికార పార్టీ నాయకుల ఒత్తిడి కూడా కారణంగా తెలుసోంది. తమ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయాలంటే తమకు కచ్చితంగా ఎంతో కొంత వాటా ఇవ్వాల్సిందేనంటూ కొంత మంది అధికార పార్టీ స్థానిక నేతలు మద్యం దుకాణ లైసెన్స్‌దారులపై బెదిరింపు ధోరణికి దిగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా తీరప్రాంత మండలాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**తగ్గని మద్యం ధరలు** కొత్త మద్యం దుకాణాల ఏర్పాటు అయినప్పటికి పాత ధరలకే మద్యం అమ్మకాలు కొనసాగుతుండడం విశేషం. దీంతో మందు ప్రియులు అసంతృప్తికి గురయ్యారు. అధికారంలోకి వచ్చాక మద్యం ధరలు తగ్గిస్తామని హామీ ఇవ్వడంతో కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటు తర్వాత పెరిగిన మద్యం ధరలు అందుబాటులోకి వచ్చేలా తగ్గుతాయని మందుబాబులు భావించారు. కానీ మద్యం ధరలు అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వం పేర్కొన్నట్టు రూ. 99కు క్వార్టర్ మద్యం లభిస్తుందని భావించిన వారు అవేవి కొద్ది రోజుల తర్వాత రూ. 99 మద్యంతో పాటు ధరలు కూడా తగ్గే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖక చెందిన ఒక అధికారి తెలిపారు.

## నిర్లక్ష్యానికి గురైన కావలిని రక్షించుకునే పనిలో నిమగ్నమయ్యా

### చంద్రబాబునాయుడు పరిపాలనకు వరుణదేవుడు కరుణించాడు

### ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలి

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి





**కావలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త** నిర్లక్ష్యానికి గురైన కావలిని రక్షించుకునే పనిలో నిమగ్నమయ్యా... చంద్రబాబునాయుడు పరిపాలనకు వరుణదేవుడు కరుణించాడు... ప్రకృతి పులకించింది. యువ అధికార యంత్రాంగంతో తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేలా చర్యలు చేపట్టాం.. అంటూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చెప్పారు. కావలి ఆర్డీఓ కార్యాలయంలో తుఫాన్ ప్రభావంపై బుధవారం అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్‌లకు తుఫాన్‌ను ఎదుర్కునేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో మీడియాతో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. యువకుడైన తనను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారన్నారు. వివిధ శాఖల అధికారులందరూ యువకులేనన్నారు. మూడు రోజులుగా అధికార యంత్రాంగాలు అహర్నిశలు కష్టపడ్డారన్నారు. తాను పదిహేను రోజులుగా చిన్నపాటి ఆరోగ్య సమస్యతో అందుబాటులో లేనన్నారు. ఈ తుఫాన్ సహాయక చర్యలపై స్పందిస్తూ ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ వర్షం వల్ల చెరువులన్ని జలకళను సంతరించుకున్నాయన్నారు. తుఫాన్ ప్రభావానికి యువ అధికారులు సహాయక చర్యలు సకాలంలో చేపట్టడంతో ఆస్తినష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇరిగేషన్‌శాఖ అధికారులు కూడా వారిపని వారు చేస్తున్నారన్నారు. ఇక రైతులకు ఇబ్బందులేనన్నారు. అధిక వర్షపాతానికి లోతట్టుప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. సెప్టెంబర్ 1న తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేశామన్నారు. కావలిలో పదిహేడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.

**మీకు నేనున్నాను ధైర్యంగా ఉండండి.:** కావలి నియోజకవర్గ ప్రజలకు నేనున్నా ధైర్యంగా ఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. నా నియోజకవర్గ ప్రజల భద్రత తన బాధ్యత అని స్పష్టం చేశారు. 24/7 అందుబాటులో ఉంటానన్నారు. ఏ సమస్య ఉన్నా ఫోన్ చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అన్ని విధాలా అండదండలుగా ఉంటానని హామీ ఇచ్చారు. కావలికి మంచి వర్షాన్నిచ్చిన వరుణదేవుడికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, ఆర్డీఓ వంశికృష్ణ, కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## వరి పొలాలలో నీరు నిలిస్తే గండ్లు ద్వారా బయటకు పంపాలి



**సీతారామపురం అక్టోబర్ 16 ప్రభాతవార్త** తుఫాన్ నేపద్యంలో వరి పొలాలలో నీరు నిలిచినచో గండ్ల ద్వా రా నీటిని బయటకు తీయాలని మండల వ్యవసా యాధికారి పి.చెన్నారెడ్డి తెలిపారు. పంటనష్టం జరి గినచో వర్షం ఆగిన తరువాతపంట నష్టం అంచనాలు గ్రామ వ్యవసాయక సహాయకుల ద్వారా తయారు చేసి పై అధికారులకుపంపడం జరుగుతుంద ని తెలిపారు. ఇప్పటి వరకు ప్రాధమికంగా 50 ఏకరాలలో నష్టం జరిగినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**సీతారామపురం అక్టోబర్ 16 ప్రభాతవార్త** అల్పపీడన ప్రభావంతో సీతారా మపురం మండలంలో భారీ వర్షాలు పడుతున్న నేపద్యం లో సీతారామపురం మండల పంచాయితీ పడమటి వీధిపైన ప్రవహిస్తున్న గుంట వాగును ఎంపిడిఒ ఎం.బాస్కర్,ఇఒపిఆర్డి భాంగవి పరిశీలించారు.వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు ప్రజల్ని కోరారు.

## బచ్చాభాయి మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు వేమిరెడ్డి దంపతులు

**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి చెందిన సీనియర్ మైనార్టీ నాయకులు బచ్చాభాయి మృతి పట్ల ఎంపి వేమిరెడ్డి దంపతులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బచ్చాభాయి మృతి పట్ల వారి కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. బచ్చాభాయి చేసిన సేవలను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు.తెలుగుదేశం పార్టీ బచ్చాభాయి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

## బాలకృష్ణారెడ్డినగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



కావలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త కావలి పట్టణ బాలకృష్ణారెడ్డి నగర్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అధికారులతో, టిడిపి నేతలతో బుధవారం . తుఫాన్ ప్రభావానికి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. వారందరికి మంచినీటి ప్యాకెట్లు, భోజనం అందచేశారు. ఎవరికి ఏ కష్టం రాకుండా జాగ్రత్తగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, టిడిపి లీగల్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## వాగుపై అక్రమ కట్టడాలతో పొంగి పొర్లుతున్న రోడ్లు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** గత మూడు రోజులుగా ఎడతెరపి లేని వర్షంతో వాగులు వంకలు జలమయంగా మారాయి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని శ్రామిక నగర్ ప్రాంతంలో ప్రవహిస్తున్న వాగు అక్రమించి నిర్మాణాలు చేయడంతో వాగు పూర్తిగా బ్లాక్ అయ్యి వాగులో ప్రవహించాల్సిన వంద నీరు రోడ్లపై పారుతున్నాయి. వాగులు వంకలు లేవుట్ల పేరుతో అక్రమ కట్టడాలు కట్టేసి వరదులు వచ్చినప్పుడు పెను ప్రమాదానికి దారి తీస్తున్నాయి. ఇలాంటి అక్రమ కట్టడాల వల్ల రోడ్లు కట్ అయిపోయి వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి స్థానికంగా నివసిస్తున్న వారి ఇల్లు పూర్తిగా నీటా మునిగిపోయి ఎన్నో అనార్థాలకు దారి తీస్తున్నాయి. ఇలాంటి అక్రమ కట్టడాలు ఇకనైనా తొలగించి మరో విజయవాడ వరదలు తలపించేలా జరగకుండా అధికారులు నాయకులు చొరవ తీసుకోవాలి.

## వర్షాలకు 350ఎకరాల్లో వరిపంటనష్టం



**అనంతసాగరం, అక్టోబర్16ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అనంతసాగరం మండలంలో సుమారు 350 ఎకరాల వరిపంటకు నష్టం వాటిల్లిందని ప్రాధమిక అంచనా వేశామని మండల వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన కొత్తపల్లి, వడ్డిపాళెం, దేవరాయపల్లి గ్రామాల్లోని పంటలను పరిశీలించారు. కొమ్మలేరు వాగు పొంగడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు.

## పండుగల సీజన్ కోసం అర్బన్‌క్రూయిజర్ టైజర్ లిమిడెట్ ఎడిషన్

**నెల్లూరు,అక్టోబరు16 ప్రభాతవార్త-విద్య** తమ వినియోగదారులకు పండుగలను మరింత ఉత్సాహంగా జరుపుకునేందుకు అత్యంత ప్రజాదరణ పొందిన అర్బన్‌క్రూయిర్‌లో నూతన వేరియంట్ అర్బన్‌క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేయటం జరిగిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్,సర్వీస్,యూజ్డ్ కార్ బిజినెస్ ఉపాధ్యక్షులు శబరి మనోహర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను ఇటీవలే మార్కెట్‌లోకి విడుదల చేయటంతో మంది ప్రజా దరణ వచ్చిందన్నారు. దీనిని మరింత బలోపేతం చేసేందుకు అర్బన్‌క్రూయిజర్ టైజర్‌ను విడుదల చేశామన్నారు. 1.0ఎల్ టర్బో 5స్పీట్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ , 6స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లోఇది లబిస్తుందన్నారు. గరిష్టంగా 100.06పిఎస్, 5500ఆర్‌పిఎం శక్తిని విడుదల చేస్తుందన్నారు. పవర్‌ప్యాక్ అనుభవంతోపాటూ లీటర్ ఇంధనంకి 21.5కిలోమీటర్లు, ఆటోమేటిక్ కోసం 20కీలోమీటర్ల మైలేజీ ఇస్తుందని స్పష్టంచేశారు. ఈ వాహనం కొలుగోలు చేయదలచిన వారికి రూ. 20వేలకు పైగా కాంప్లిమెంటరీ యాక్సెసరీస్ అందిచనున్నామని, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ పద్దతుల్లో ఈ వాహనాన్ని బుక్‌చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్భంధంలో ఆర్టీసి కాలనీ



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** గత మూడు రోజులుగా ఎడతెరపి లేని వర్షంతో నెల్లూరు నగర శివారులో భారీగా వరద నీరు నిలిచిపోయింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అయ్యప్ప గుడి సమీపంలో ఉన్న ఆర్టీసి కాలనీ, తల్పగిరి కాలనీ భారీగా వరద నీరు చేరింది. కాలనీలో వాసులు వరద నీరురావడంతో వాహన రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

## వరద ప్రవాహంపై అప్రమత్తం చేయాలి



**విడవలూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** మండలంలోని గాదెల దిన్నె గ్రామ పరిధిలో పైడేరు వాగును తహశీల్దార్ చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. తుఫాను వల్ల వరద ప్రవాహం ఎలా ఉన్నది కింది స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ తెలియపరచాలని తెలిపారు. రైతులు తుఫాన్ తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పైడేరు వాగు కట్టలు కట్టుదిట్టంగా ఉన్నాయా లేదా అని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ సలీం, వీఆర్వో సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిపుత్రులు అప్రమత్తంగా ఉండాలి



**విడవలూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** మండలం పొన్నపాడి గ్రామం గిరి పుత్రులు కాలనీ వాసులను తహశీల్దార్ చంద్రశేఖర్ కురిసిన వర్షాలు వలన కాలనీ పరిశీలించి సూచనలు ఇచ్చారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ బలపడే అవకాశం ఉంది. లోతట్టు కాలనీ కాబట్టి కింది స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సమాచారం చేంవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, ఆర్ఐ సలీం, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నారుమల్లు పోయరాదు - ఏవో



**విడవలూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** మండలం ఆర్ఎస్‌కె నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు రావడంతో రైతులు తగ్గేంత వరకు నారుమల్లు వేయరాదని తెలియజేశారు. అదే విధంగా రైతు సేవా కేంద్రాల నందు బిపిటి - 5204, కెఎన్ఎం 1638 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏలు టి. అరుణ, ఎస్‌కె తమిమ్ అహ్మద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా పైడేరు వాగుకు గండి పూడ్చివేత



**విడవలూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** మండలం గాదెలదిన్నె గ్రామంలో పైడేరు వాగుకు గండిపడడంతో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ నగేష్ కుమారి రైతుల సమాచారం ఇవ్వడంతో హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకుని ఇరిగేషన్ అధికారులకు సమాచారం తెలియపరచి పైడేరు వాగుకు పడ్డ గండిని జేసిబి ద్వారా పూడ్చివేశారు. పైడేరు బ్రిడ్జి పరిధిలో కట్టలను పరిశీలించి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు వలన ప్రజలు వాగులు, చెట్ల కింద, కాలువలు, గుంటలు వైపు వెళ్ళరాదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి మస్తాన్ ఖాన్, సాయి ప్రసాద్, ఏఈ జగదీష్, పంచాయితీ కార్యదర్శులు విజయలక్ష్మి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు బియ్యం పంపిణీ



**విడవలూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** మండలం చౌకచర్ల పంచాయితీ చల్ల గిరిజనులకు ఈసిఐ చర్చి పాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు బియ్యం పంపిణీ కార్యక్రమం నెల్లూరు నగరంలోని ఆ బౌండింగ్ హోమ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు నిర్మల్ కుమార్ టైటఫ్ మాట్లాడుతూ భారీ వర్షాలకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్న వంటి కుటుంబాలను గుర్తించడం జరిగింది. వారికి ట్రస్ట్ తరపున బియ్యం, దుప్పట్లు, పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. దీంతో చల్ల గిరిజనులు ట్రస్ట్ నిర్వాహకులను పాస్టర్‌ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులూరు విజయ్‌కుమార్, పొట్లూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగరం ఎండిఓగా ఐజాక్‌ప్రవీణ్



**అనంతసాగరం, అక్టోబర్16ప్రభాతవార్త:** అనంతసాగరం మండల అభివృద్ధి అధికారిగా ఐజాక్‌ప్రవీణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. లింగంగుంట గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బందిఇక పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఓ పావని




**అనంతసాగరం, అక్టోబర్16ప్రభాతవార్త:** కురుస్తున్న భారీ వర్షాలకు పడమటికంభంపాడు లో ముంపుకు గురైన 50మంది ఎస్టీకాలనీవాసులకు మూడురోజులుగా సర్పంచ్ కత్తిలావణ్య ఎంపియుపి స్కూల్లో అన్ని వసతులు ఏర్పాటు చేశారు. బుధవారం ఆత్మకూరు ఆర్‌డిఓ పావని, మండల తహసిల్దార్‌వీర వసంతరావ్‌లు పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. ఈకార్య క్రమంలో టిడిపి నాయకులు కత్తిపెంచలయ్య, విఆర్ఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అభివృద్ధి తధ్యం



**వింజమూరు, అక్టోబర్16ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి పాలనలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా సాగడం తథ్యమని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కాటేపల్లి, రావి పాడు,నంది గుంట, వింజమూరు బిసికాలనీలో పల్లె పండుగ , పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ముందుగా కాటేపల్లి పంచాయతీలో సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు ఓంకారం బ్రహ్మయ్య, వింజమూరు మండల బిసి సెల్ అధ్యక్షుడు ఓంకారం వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని అరుగు వద్ద 7లక్షల రూపాయల నిధులతో సిసిరోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం రావిపాడులో 16.40లక్షలతో , నందిగుంట కు 28లక్షలు, వింజమూరు బిసి కాలనీరోడ్డుకు 12.60లక్షల రూపాయలతో మౌళిక వసతుల కల్పనలో భాగంగా సిసిరోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాలు, నగరాలు కూటమి పాలనలో శరవేగంగా అభివృద్ధి చెందడం తథ్యమన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తున్నా రన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి సాధ్యమన్నారు. అక్షరాస్య, పరిశుభ్రత, స్వచ్ఛత, మౌళిక వసతుల కల్పన ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గడిచిన ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. పంచాయతీ పాలనను అస్తవ్యస్థంగా వ్యవహరించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులను పండుగలా చేయాలని ప్రతి పల్లెలో "పల్లెకు పండుగ " కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గాడితప్పిన పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు డిప్యూటీ సిఎం, పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్‌కళ్యాణ్ 15వ ఆర్థిక సంఘం నిధులు 1987కోట్లు రూపాయలతో ,ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 4500కోట్ల రూపాయలతో అభివృధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగానే నియోజకవర్గంలో 333 పనులకు 19.27కోట్ల రూపాయలతో అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి పల్లెలో కనీస మౌళిక వసతులను ఏర్పాటు చేసి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యానికి అత్యధిక ప్రాముఖ్యతనిస్తారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ చిన్నాభిన్నమయ్యాయని, వాటన్నింటికి నూతన నిర్మాణాలు చేపట్టి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వింజమూరులో మండలంలో 2.36కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమం దిశగా పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కాకర్ల వెంకట్, మాజీ కన్వీనర్లు గూడా నరసారెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి, మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, కాటేపల్లి సర్పంచ్ ముప్పూరి విజయలక్ష్మి, ఆనాటి వీరయ్య, చల్లా మార్కోండేయులు, వల్లెబోయిన రమేష్, మండాది శ్రావణ్‌రెడ్డి, మండాది చిన రాఘవరెడ్డి, పెదరాఘవరెడ్డి, రావి పాడు సర్పంచ్ కొండపల్లి లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ దంతులూరి వెంకటరమా దేవి, దంతులూరి ప్రవీణ్, గోగడ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పులివర్తి ప్రసాద్, కోవి రమణయ్య, మల్లెం కొండయ్య, దంతులూరి ప్రసాద్, రఘు, నందిగుంట సర్పంచ్ చినఖాజారెడ్డి, నాయకులు చిలకల వెంకటరెడ్డి, గంగపట్ల వెంగయ్య, ఎంపిటిసి సభ్యులు సుమలత, యాకశిరి భవాని, గురజాల వాసునాయుడు, చల్లా శ్రీనివాసులు యాదవ్, గణపం సుదర్శన్‌రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, గాలి రామ్మోహన్‌నాయుడు, కె.శ్రీనివాసులునాయుడు, నల్లగొండ్ల సృజన, ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, ఎస్ఇ అశోక్‌కుమార్, ఇఇ వేణుగోపాల్‌రెడ్డి, డిఇ మణికుమార్, ఎఇ తిరుమలయ్య, హౌసింగ్ ఎఇ ఫిరాన్, ఎపిడి గాయత్రీదేవి, ఎపిఒ మహబూబ్‌సుభాన్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, చేబ్రోలు వసంతరావ్, భోజనపు ఆనంద్, మహేష్, అల్లూరి వాణి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో వర్షపునీరు తొలగింపు చర్యలు



**వింజమూరు, అక్టోబర్16ప్రభాతవార్త:** మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు పంచాయతీ పరిధిలోని బిసికాలనీలో నివాస పరిసరాల్లోకి వర్షపునీరు చేరి జలమయం కావడంతో వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన చొరవతో యుద్ధ ప్రాతిపధికన వర్షపునీరు నిలిచిన ప్రదేశాల్లో జెసిబి సాయంతో కాలువలు తీయించి నీటిని తొలగించారు. గడిచిన రెండు రోజుల నుండి చెరువు లోతట్టు ప్రాంతాలోని వారు వర్షపునీటిలోనే ఉంటూ తీవ్ర అసౌకర్యానికి గురవుతుండడంతో సర్పంచ్ సృజన , కార్యదర్శి శివకుమార్‌లు పంచాయతీ సిబ్బందితో కలసి వర్షపునీటిని తొలగించారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు , వార్డు సభ్యులు మురళి , టిడిపి నాయకులు నీలం పెరుమాళ్ళు, రాయుడు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలు పరిశీలించిన ఆర్‌డిఓ

**చేజర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త** తుపాన్ ప్రభావం వల్ల భారీ వర్షాలు పడుతుండడంతో పెన్నానది పరివాహ ప్రాంత ప్రజలు నిరాసులైన వారిని పునరవాస కేంద్రాలలో వసతులు కల్పించడంతో ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ అధికారిని బి.పావని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలోని చలపనాయుడు పల్లి గ్రామంలో ఉన్న గిరిజన కుటుంబాలను పరిశీలించారు. పునరావాస కేంద్రాలలో అందుతున్న వసతులపై గిరిజనులు వివరాల అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె సూచించారు. ప్రజలందరు జాగ్రత్తగా ఉండాలని తుఫాన్ వల్ల ప్రజందరు జాగ్రత్తగా ఉండాలని తుపాన్ వల్ల ప్రజలకు ఏ సమస్య వచ్చినా రెవిన్యూ ,పోలీసు అధికారులు సంయుక్తంగా కలిసి పనిచేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ వెంట ఇన్‌చార్జి తహసిల్దారు మస్తానయ్య అధికారులున్నారు.

## తుమ్మలపెంట రోడ్డును పరిశీలించిన డిఎస్పీ శ్రీధర్



**కావలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త** కావలి తుమ్మలపెంట రోడ్డుపై తుఫాన్ ప్రభావంవల్ల నీరు అధికంగా ప్రవహించడంతో కావలి డిఎస్పి శ్రీధర్ పోలీసు అధికారులతో బుధవారం పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి కోరారు. డిఎస్పి వెంట రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కావలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీ రాములు నెల్లూరు జిల్లాకు తుఫాన్ హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బియంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, కావలి మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు తెలిపారు. తుఫాన్ సమయంలో పిడుగులు, పెనుగాలులు వీచే ప్రమాదం ఉందన్నారు. అందుచేత పశువుల కాపరులు, రైతులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే తప్ప ఇంటినుంచి బయటకు వెళ్లొద్దన్నారు. చెట్లకింద, కరెంటు స్తంభాలకింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. మరీ ముఖ్యంగా తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలలో ఉండాలని బీద మస్తాన్‌రావు కోరారు.

## వైభవంగా శ్రీ వెంకయ్యస్వామి నగరోత్సవం

### ఐరావతంపై భక్తులకు దర్శనమిచ్చిన వెంకయ్య స్వామి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** రూరల్ నియోజకవర్గంలో శ్రామిక నగర్‌లోని శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆలయంలో 21వ వార్షికోత్సవ ఆరాధన మహోత్సవాలులో భాగంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పద్మశాలి మిత్ర మండలి ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ వెంకయ్య స్వామిని ఐరావత వాహనంపై అత్యంత వైభవంగా నగరోత్సవం నిర్వహించారు. స్వామి వారిని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి




**కందుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి వి.రాము తెలిపారు. మండలంలోని కోవూరు, పందలపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయాధికారి మాట్లాడుతూ అధిక వర్షాలు కురుస్తున్నాయి. కావున రైతులందరూ పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, భూమి ఆరిన తర్వాత దుక్కి చేసుకొని విత్తన శుద్ధి చేసుకుని విత్తుకోవాలని సూచించారు. రైతులు మీ పరిధిలోని పీఏసీ ప్రాథమిక వ్యవసాయ పరిమితి సహకార సంఘాల ద్వారా గ్రామంలో అవసరమైన ఎరువులు మార్క్‌ఫెడ్ ద్వారా తెప్పించుకోవాలని తెలిపారు. రాము మాట్లాడుతూ వరి నాట్లు వేసే టప్పుడు తీసుకోవాలని సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. పశువైద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి పశు పోషకులు పశువులను సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచుకోవాలని, కరెంటు స్తంభాలకు, పూరి పాకల దగ్గర కట్టివేయకుండా ఉండాలని చెప్పారు. పశునష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ కాశీం, కోవూరు ఉప సర్పంచ్ కాకుమాని వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ సీహెచ్ నరసింహారావు, రెండు గ్రామాల, గ్రామ వ్యవసాయ సహాయకులు కే.అభిశక్త్, జి.రోజి, రెండు గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## యస్టీలకు బోజనం, దుప్పట్లు పంపిణీ



**కలిగిరి, అక్టోబర్16, ప్రభాతవార్త;** తుఫాన్‌కరణంగా నిరాశ్రయిలు అయిక కలిగిరి పంచాయితీలోని వెంకనపాలెం యస్టీలకు బుదవారం బోజనం ఏర్పాట్లు,ఉప్పట్లు పంపిణీ చేశారు. గత మూడురోజులుగా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో జోరు వానలు కురుస్తున్నాయి.ఈ క్రమంలో మండల కేంద్రమైన కలిగిరిపంచాయితీలోని వెంకనపాలెం యస్టీ కాలనీ వాసులు పూరి గుడిశల్లో నివాసాలు ఉంటున్నారు. తుపాన్ కారణంగా కొంతమంది గుడిశలు లేచిపోగాచాలామంది ఇళ్ల ఆవరణంలో నీరు నిల్వాలు చేరి ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో కలిగిరి మండల రెవిన్యూ అధికారులు, కలిగిరి పంచాయితీ,సచివాలయ శిబ్బంది కాలనీలో ఇబ్బందులు తెలుసుకొని చర్యలు చేపట్టారు. వైద్యశిబ్బందికూడా అక్కడ పర్యటించారు. ఈక్రమంలో బుదవారం యస్టీకాలనీలో కలిగిరి పంచాయితీవారు యస్టీలకు మద్యాహ్న బోజనవసతి కలిపంచారు. అదేవిదంగా వారు కప్పుకొనేందుకు దుప్పట్లు చిన్నారులకు బిస్కెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ, సచివాలయ శిబ్బంది, పంచాయితీ శిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కావలి రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి తుఫాను కారణంగా కావలి మండలంలో భారీ వర్షాలు విస్తారంగా పడు తుండడం వలన కావలి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కావలి మం డల అభివృద్ధి అధికారిణి సిహెచ్ శ్రీదేవి తెలియచేశారు. కావలి మండలంలో పలు ప్రాంతాలో బుధవారం ఆమె పర్యటించారు. ఆముదాలదిన్నె ఎస్టీకాలని భా రీ వర్షాలకు ఇళ్లు నీటమునిగిన కారణంగా ఆ ప్రాంతంనుండి30 మందిని స్థాని కంగా ఉన్న మండల పరిషత్ పాఠశాలకు తరలించి వారికి భోజన వసతి కల్పిం చడం జరిగింది. అనంతరం కావలి మండలంలో భారీ వర్షాలకు నీటమునిగి ఇబ్బందులు పడుతున్న వారందరిని కూడా తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని పలువురు అధికారులను కోరడం జరిగింది.

## నడింపల్లి ఎస్టి కాలనీలో టాబ్లెట్‌లు పంపిణి చేసిన పెనుబాపల



**కావలి రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితి నడింపల్లి ఎస్టి కాలనీలోని ప్రజలు గత మూడు రోజుల నుం డి తుఫాన్‌కారణంగా భారీవర్షాలు కురుస్తున్నందున కాలనివాసులు ఎటువంటి అనారోగ్యపాలు కాకుండా ముందస్తు జాగ్రత్తగా బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు సచివాలయ సిబ్బంది అధికారులతో కలిసి నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు టాబ్లెట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతుండడంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు ముందుజాగ్రత్తగా నడింపల్లి ఎస్టి కాలనివా సులకు టాబ్లెట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రజలందరూ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టేంతవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## శాంతినగర్‌లో మద్యం షాపు వద్దంటూ ఆందోళన



**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శాంతి నగర్‌లో మద్యం షాపు వద్దంటూ మహిళలు ఆందోళనకు దిగా రు. జనవాసాల మద్య బ్రాంది షాపు పెట్ట వద్దంటు ఆందోళన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని ఎ మ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి కూడా తీసుకొని వెళ్లగా ఆమె కూడా అక్కడ మద్యంషాపుపెట్టించను అని హామి ఇచ్చి నట్లు టిడిపి నాయకులు వింజం రామానాయుడు తెలి పారు. బుధవారం మ ద్యం షాపుకు మద్యం రాగా వెంటనే అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే పోలీసులు రంగం ప్రవేశం చేశారు. అయితే ఆప్రాంత ప్రజలు మద్యం షాపు పెట్టేందుకు వీలులేదని నిరసన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి మద్యంషాపు ఎత్తివేయాలని వారు కోరారు.

## చిన్నారి ధాత్రిక పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం వితరణ



**కావలి రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త** సంయుక్త సేవాసంస్థ సభ్యులు సుధాకర్-విశాలాక్షి దంపతుల కుమార్తె ధాత్రిక పుట్టినరోజు సందర్భంగా సం యుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షు లు గంగపట్నం సురేంద్ర ద్వారా బుధ వారం కావలి బుడమగుంట గిరిజను లకు అల్పాహార భోజనం వితరణచేయడం జరిగింది. గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. గత మూడు రోజు లుగా పడుతున్న భారీ వర్షాల కారణంగా ఏ పనులు లేకుండా ఇంట్లోనే ఉంటూ తిండికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బుడమ గుంట గిరిజనులకు ధాత్రిక పుట్టి నరోజు సందర్భంగా వందమంది పేదలకు అల్పాహార భోజనం ఏర్పాటు చేయించిన సుధాకర్-విశాలాక్షి దంపతులకు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ధాత్రిక పుట్టినరోజు సందర్భంగా సం యుక్త సేవాసంస్థ ద్వారా హృదయ పూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి యచేస్తున్నామన్నారు. సుధాకర్- విశా లాక్షి దంపతులు గత మూడు సంవత్స రాలుగా సంయుక్త సేవాసంస్థద్వారా పేదలకు సేవలు అందిస్తున్నారని తెలియ చేశారు.

## కనిగిరి రిజర్వాయర్‌ని పరిశీలించిన అధికారులు



**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త** కనిగిరి రిజర్వాయర్‌ను బుచ్చిరెడ్డిపాళెం మండ లం ఎంపిడిఒ శ్రీహరి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఏఇ శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం రిజర్వాయర్ నీటి మట్టం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతు ప్రస్తుతం కని గిరి రిజర్వాయర్ నీటి మట్టం 16 అడుగులు ఉందని తెలిపారు. సంగం ఆనకట్ట వద్ద నుండి కనిగిరి రిజర్వాయర్‌కి నీటి విడుదల నిలిపివేయడం జరిగిందని చెప్పారు. అలాగే సంగం మండలంలోని దువ్వూరు, వంగల్లు చెరువుల నుండి తుపాన్ ప్రభావంతో వస్తున్న నీటిని బట్టి కనిగిరి రిజర్వాయర్ నుండి కాలువలకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కనిగిరి రిజర్వాయర్ జలకళతో కళకళలాడుతు ఉందని వారు తెలిపారు.

## నేడు కొండబిట్రగుంటలో పౌర్ణమి గరుడసేవ



**బిట్రగుంట, అక్టోబర్16, ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం ఆశ్వయుజసుద్ద పౌర్ణమి గరుడసేవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయకార్య నిర్వహణాదికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. కొండబిట్రగుంట దేవస్థానంలోటిటిడి తరహాలో పౌర్ణమిరోజు గరుడసేవ ఉత్సవం నిర్వహిస్తుండడం తెలిసిందే ఈగరుడసేవ ఉత్సవానికి ఉభయకర్తలగ బెంగుళూరుకు చెందినపూసపాటి రామానుజరెడ్డి దంపతు లు వ్యవహరించనున్నారని కావున భక్తులు ఈగరుడసేవ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తిచేశారు

## నేలటూరుపాలెం పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ నాగ సంతోష అనూష



**ముత్తుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అ ల్పపీ డనం వాయిగుండంతో గత మూడు రోజులు కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాం తాల్లో నివాసముం టు న్న వరద బాధితులకు పునరా వాస కేంద్రాన్న కల్పించడం జరిగిం దని ఆర్డిఓ నాగ సంతోష అనూష తెలి పారు. బుధవారం ముత్తుకూరు మండలంలోని నేలటూరుపాలెంలోని పునరావాస కేంద్రాన్ని నెల్లూరు ఆర్డివో నాగ సంతోష అనూష పరిశీలించారు. ఆమె అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆర్డివోతో పాటు ముత్తు కూరు తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల బృందం పర్యటన



**గుడ్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త** గుడ్లూరు మండలంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ తాగునీటి సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టడం, ప్రజలను అప్రమత్తంగా ఉండాల్సిందిగా అవగాహన కల్పించడం వంటి కార్యక్ర మాల్లో భాగంగా గుండ్లపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద సైడు డ్రైన్ పూడి పోవడంతో పూడిక తీసి అడ్డంకులను తొలగించడం, చెమిడితిపాడు వద్ద ఎలి కేరు వాగును పరిశీలించి సంబంధిత గ్రామ సర్పంచ్ సమక్షంలో ప్రజలను వాగు దాటినవ్వకుండా అవగాహన కల్పించి పోలీసు వారి సహాయంతో, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బందిని కాపలాగా ఉంచడం జరిగింది. సాలిపేట గ్రామంలో మత్స్యకారులతో రెడ్ అలర్ట్ తొలగే వరకు మత్స్యకారులను వేటకు వెళ్ళవద్దని అవగాహన నిర్వహించి పూడి గుడిసెల్లో ఉన్న వారందరిని వర్షం తీవ్రమైనట్లయితే వారందరిని లోతట్టు ప్రాంతాల నుండి సైక్లోన్ షెల్టర్‌కు వచ్చే విధంగా అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జ రిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మండల స్థా యి అధికారులు పైన ఏఈ పీఆర్ శ్రీనివాసులు, ఏఈ హౌసింగ్ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ అభివృద్ధి అదికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వాగుల వద్ద కట్టుదిట్టమైన భద్రత



**సైదాపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త** తుఫాన్ నేప ధ్యంలో మండలంలో ఉన్న వా గులు వద్ద ఎటువంటి ప్రమా దం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్సై కాంతికు మా ర్ తెలిపారు. మండల పరిది లోని తురిమెళ్ళ, ఊటుకూరు గ్రామాల్లో రహదారిపై ఉన్న పిన్నేరు వాగు, మాలేరు వాగులను తహశీల్దార్ ఈ.రమాదేవి, ఎంపీడీఓ పురుషోత్తంశివకుమార్, ఎస్సై కాంతి కుమార్ బుధ వారంపరిశీలించారు. పిన్నేరు, మాలేరు వాగులోకి వరద నీరు రావడంతో నీరు సజావుగా వెళ్లేందుకు తూముల వద్ద ఉన్న పిచ్చిచెట్లను జేసీబీ సహాయంతో ఎస్సై కాంతికుమార్ ఆధ్వర్యంలో తొలగించారు మాట్లా డుతూ తుఫాన్ తీరం దాటే క్రమంలో ప్రజలు ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అన్నారు.

## మద్యం షాపుల ఏర్పాటుకు ఇబ్బందులు



**ఉదయగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పట్టణ ప్రాం తంలో మద్యం షాపులు ఏ ర్పాటు చేయడానికి కొన్ని వాం తరనీ య సంఘటనలు జరగ డంతో పోలీ సులు రంగ ప్రవే శంచేసి అక్కడున్న వారికి సరి ది చెప్పారు. కొన్ని చోట్ల మ ద్యం షాపులు ఏర్పాటు చేయవద్దని ప్ర జల నుండి తీవ్ర ఒత్తిడి రావడం దీనికి కారణమని పోలీసులు తెలిపారు. ఉదయ్ కిరణ్ రెడ్డి మా ట్లాడుతూ ఉదయగిరి మండలానికి సంబంధించిన మూడు మద్యం షాపులను ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని కానీ కొన్ని చోట్ల ప్రజలు వ్యతిరేకిం చడంతో లబ్దిదారులు స్థల కేటాయింపులు చేస్తున్నారని అన్నారు. మరోకపక్క ప్రభుత్వం నుండి అనుమతి పొందిన మద్యం దుకాణాలు మండలంలో ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో తెలియక మద్యం ప్రియులు ఇబ్బంది పడిపోతున్నారని తెలిపారు.

## వైభవంగ ధ్వజస్థంభ, నవగ్రహాల ప్రతిష్ట



**బిట్రగుంట, అక్టోబర్16, ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతిలోని చెంచు లక్ష్మీపురం గ్రామంలో శ్రీకోం దండరామస్వామి దేవస్తానంలో బుధవారం అత్యం తవైభవంగ ధ్వజస్థంబ, నవగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం నిర్విహించారు. అలయ వ్యవస్తాపక అధ్యక్షుడు పసుపులేటి సుధాకర్‌రావు, సుగుణమ్మ దంపతుల ఆద్వ ర్యంలో చేపట్టిన ఈకార్యక్రమం దిగ్విజయంగ జరిగింది. వేద మంత్రాలమద్య వరుణి ఆశీస్సులతో కనుల పండుగగ ఈకార్యక్రమం జరిగింది. జైశ్రీరామ్ అంటు భక్తుల నినాదాల మద్య వేదమంత్రోశ్చరణలతో వైఖానస సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. గత మూడు రోజులనుండి ధ్వజస్థంభ, నవగ్రహ ప్రతిష్ట సందర్బంగ ప్రత్యేకపూజలు నిర్వహించడం తెలిసిందే ప్రతిష్ట అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అదికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## జువ్వలదిన్నె స్కిప్పింగ్ హార్బర్‌వద్దకు చేరిన తమిళనాడు బోట్లు



**బిట్రగుంట, అక్టోబర్16, ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వల దిన్నె స్కిప్పింగ్ హార్బర్‌వద్దకు తుఫాను, బారీవర్షాల హెచ్చరికల నేపద్యంలో తమిళనాడుకు చెం దిన షుమారు 50 మరబోట్లు జువ్వలదిన్నె స్కిప్పింగ్ హార్బర్‌కు వచ్చాయని మండల తహసిల్దార్ మలిశెట్టి సురేష్ కుమార్‌తెలి పాడు. జువ్వలదిన్నె స్కిప్పింగ్ హార్బర్‌లో బుధవారం తమిళనాడుకు చెందిన మరబోట్ల మత్యకారులతో తహసిల్దార్ సురేష్‌కుమార్ క్షేమసమాచారాలు తెలుసుకున్నా రు. రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరికల మేరకు రాబోవు 72గంటలపాటు సము ద్రంలోకి ఎవరు వేటకు వెళ్ళొద్దనిమత్యకారులందరికి ప్రభుత్వం అవసరమైతే పునరావాస కేంద్రాలలో వసతి కల్పిస్తామన్నారు. కాగ మండలంలో ఇప్పటివరకు తగినంత వర్షపాతంనమోదు కానందున చెరువులకుగాని ప్రజలకు గాని ఎలాంటి ఆస్తి నష్టం సంభవించలేదని రాబోవు 72గంటలపాటు ప్రజలంతా అప్రమత్తంగ వుండాలన్నారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్ళొద్దని ఆయా గ్రామాలలో ఇబ్బందులు ఏర్పడితే ప్రభుత్వ అధికారులద్వార మండల కంట్రోలు రూముకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ వాజీద్, విఆర్ఒలు పాల్గొన్నారు.

## కలిచేడు చెరువు పరిశీలన



**సైదాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న చెరువును తహశీల్దార్ ఈ.రమాదేవి, రాపూరు సీఐ విజయ్‌కృష్ణ, ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, ఎస్సై కాంతికుమార్, ఇరిగేషన్ ఏఈలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మాట్లా డుతూ తుఫాన్ నేపథ్యంలో వచ్చిన వరదకు చెరువుకు నీరు రావడంతో చెరువు కట్ట బలహీనంగా ఉన్నట్లు తెలియడంతో ముందు జాగ్రత్తగా ఎటువంటి ప్రమా దం సంభవించకుండా చర్యలు చేపట్టేందుకు పరిశీలించడం జరిగిందని తెలి పారు. వారి వెంట గ్రామ సర్పంచ్ ఎస్.సురేష్‌బాబు, టీడీపీ నాయకులు రమణయ్య నాయుడు, వీఆర్వో తదితరులు ఉన్నారు.

## బారీవర్షం,,,నిండుకుండల సిబిఆర్



**జలదంకి, అక్టోబర్16, ప్రభాతవార్త:** వాయుగుండం ప్రభావంతో జలదంకి మండలంలో బారీవర్షాలు కురుస్తు న్నా యి. మండల వరప్రసాదిని అయిన చిన క్రాక బ్యాలన్సింగ్ రిజర్వాయర్ వర్షపు నీటితో నిండుకుండలను తలపిస్తు అ లుగులు పారుతున్నాయి. దీంతో గ్రామ చపటాపై నీరు ఉధృతంగ ప్రవహిస్తుం ది. ఫలితంగ చినక్రాక ప్రధానగ్రామం మిట్టపాళె, హరిజనవాడలకు రాకపోకలు కష్టతరమై గ్రామస్తులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే మం డలంలోని చెరువులన్ని జలకళను సంతరించుకొని నిండుదశలో వున్నాయి. ఇక జలదంకి చిప్పలేరు పరవళ్ళు తొక్కుతుందిగోపన్నపాళెం ఊళ్ళవాగు ఉధృతంగ ప్రవహిస్తుండడంతో జలదంకి పడమటి పల్లెలైన గోపన్నపాళెంతోపాటు తిమ్మసముద్రం, గట్టుపల్లి ప్రాంతాలకువెళ్ళే మార్గంలో రాకపోకలకు తీవ్ర అంత రాయం కలిగింది. చీకటివాగు, కమ్మవారిపాళెం, చామాదల వాగులు నురగలు కక్కుతున్నాయి. అన్ని గ్రామాల పొలాల్లోని కయ్యలు వర్షపునీటితో కళకళలా డు తున్నాయి. కాగ మండలంలో మంగళవారం ఉదయంనుంచి బదవారం ఉదయం వరకు 131.1 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైనట్టు తహసిల్దార్ ప్రమీల తెలియజేశారు.

## ఎలాంటి పరిస్తితినైన ఎదుర్కొనేందుకు సిద్ధం



**జలదంకి, అక్టోబర్16, ప్రభాతవార్త:** వాయుగుండం ప్రభా వంతో మూడురోజులుగ జల దంకి మండలంలో కురుస్తున్న బారీవర్షాల నేపద్యంలోఎలాంటి విపత్క రపరి స్తితినైనా ఎదు ర్కొనేందుకు సర్వం సిద్దంచే సి నట్లు తహసిల్దార్ ప్రమీల తెలియజేశారు. బుధవారం తహసిల్దార్ పలుగ్రామాలలో పర్యటిం చారు. ప్రమాదకరంగ ప్రవహించే వాగులు, వంకలు, చెరువుల పరిస్థితిని స్వయంగ చూ శారు. అయా గ్రామాల విఆర్ఒలుప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. ఎప్పటి కప్పుడు పరిస్థితిని గమనిస్తు అప్రమత్తంగం వుండాలని సూసించారు. లోతట్టు ప్రాంతాలపై కన్నేసి వుండాలని ఆదేశించారు. అవసరమైన సందర్భంలో లోతటు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సర్వసన్నద్దంగ వున్నామని తెలియజేశారు. ఇప్పటికే లోతట్టు ప్రజలతో మాట్లాడి వారికి కౌన్సిలిం గ్‌కూడా ఇచ్చామని తెలిపారు. కావున ఇప్పటికైతే ఎలాంటి ఇబ్బంది లేదనిరాత్రికి వర్షం ఎక్కువైతే వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వివరిం చారు. ఎస్ఐ లతీఫున్నీషాకుడా తమ సిబ్బందితో గ్రామా లలో పర్యటించి పరిస్థి తిని సమీక్షించారు.

## భారీ వర్షాలకు నేలకొరిగిన చెట్లు



**ఉదయగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గుడి నర్వ గ్రామంలో ఎస్సీ కాలనీ కి వెళ్లే దారిలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు దారికి అడ్డంగా పెద్ద చెట్టు నేలకొరిగింది. నేలకొరిగిన చెట్టు వలన ఆ ప్రాంత వా సులు రాకపోకలు కొనసాగించలేకపోతున్నారని స్థానికులు తెలియజే శారు. నేలకొరిగిన సమయంలో అక్కడ ఎవరు మనుషులు లేకపోవడంతో పెను ప్ర మాదం తప్పిందని స్థానిక ప్రజలు తెలిపారు. సర్పంచ్ మరియు పంచాయతీ అది కారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించాలని వారు విన్నవించు కుంటు న్నారు. రాత్రి కురిసిన భారీ వర్షానికి చెట్లు నేలకొరగడంతోపాటు వాగులు వంక లు పొంగిపొర్లుతున్నాయి స్థానికంగా ఉన్న చిన్న చిన్న చెరువులు కుంటలు నీటితో నిండి జలకలను సంతరించుకున్నాయి

## ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు , పండ్లు పంపిణీ



**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ గ్రామ దత్తత నాయకుడు తిరుమూరు అశోక్‌రెడ్డి జన్మదినాన్ని బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు వై. నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే తమ గ్రామంలో అశోక్‌రెడ్డి ద్వారా ఎన్నో ఊహించని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ దత్తత నాయకుడిగా ఆయన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. అటువంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు టి. రవీం ద్రరెడ్డి, కె. ఆదిశేషారెడ్డి, వెంకురెడ్డి, నాటకరాణి వెంకట్, రవీంద్రరెడ్డి, గోపీనాథ్, జహంగీర్, అంకయ్య, మాజీ సర్పంచ్ కృష్ణప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, షేక్. వహీద్, తదితరులు ఉన్నారు.

## పిల్లివాగువద్ద పూడిక తీయించిన కావలి రూరల్ సిఐ



**బిట్రగుంట, అక్టోబర్16, ప్రభాతవార్త:** బోగోలు మండలం ముం గమూరు పిల్లివాగువద్ద బారీవర్షాలకు కొట్టుకువచ్చిన వ్యర్ధాలను కావలి రూరల్ సిఐ పాపారావు జెసిబిద్వార తొల గిం చారు. తుఫాను బారీవర్షాల నేపద్యంలో వాగు ఉదృతంగ ప్రవహిస్తున్నపుడు వ్యర్ధాలు ఇరుక్కుపోతే వర్షపునీరు సాఫీ గపోకుండ గ్రామాలు ముంపు కుగురయ్యే ప్రమాదంవుంది. ఆకారణంచేత మండలంలోని వాగులు, వంకల్ని సిఐ పరిశీలించారు. ఆయన వెంట బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్ వున్నారు.

## వర్షపు నీరు తొలగింపు



**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గత మూడు రోజు లు గా కురుస్తున్న అకాల వర్షాలకు జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది పోతి రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని 20 గదుల ఏరియాలో ఇటీవల కురిసిన వర్షంతో రహదారి అంతా జలమయమైంది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న ఈవోపీఆర్డీ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావులు ఆ ప్రాంతానికి వెళ్లి మోటారు ఏర్పాటు చేసి అక్కడ ఉన్న వర్షపు నీరును తొలగించేలా చర్యలు చేపట్టారు.

## పారిశుధ్యానికి ప్రజలు సహకరించాలి



**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** ప్రస్తుతం గ్రామాల్లో ఎడతెరపి లేకుండా వర్షా లు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు కూడా చెత్తా చెదారాలను రోడ్లమీద పడవే యకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. కోవూరు పంచాయతీలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలన చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ వర్షాల్లో కూడా పారిశుధ్య సిబ్బంది తమకు కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పారిశుధ్య నిర్వాహకులకు గ్రామస్తులు పూర్తిగా సహక రించాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అకాల వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం



**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గత మూడు రోజు లుగా కురుస్తున్న అకాల వర్షాలకు జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. రోజూవారీ పనిచేసే కూలీలకు సరైన ఉపాధి దొరకక గత మూడు రోజులుగా వారు ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని పలు కాలనీల్లో ఉన్న రహ దారులు జలమయమయ్యి పాదచారులను సైతం ఇబ్బందులు కలుగజేస్తున్నాయి. కోవూరు మండలంలోని బాలికోన్నత పాఠశాల, వేగూరు పాఠశాల, పాటూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానాలు ఈ వర్షపు నీటితో పూర్తిగా జలమయ మ య్యాయి. గతంలో ఈ క్రీడా మైదానాలను మెరుగు చేసేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసినా ఈ పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఫలితంగా తేలికపాటి వర్షం కురిసినా ఈ క్రీడా మైదానాలు జలమయమయ్యి క్రీడాకారులకు ఇబ్బందులు కలుగజే స్తున్నాయి. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ఈ క్రీడా మైదానాలను లెవలింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ఎండీయూ వాహనంపై ఇంకా మాజీ ముఖ్యమంత్రి ఫొటో



**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కోవూరు మం డలంలోని పలు గ్రామాల్లో ఎండీయూ వాహ నాలపై ఇంకా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి ఫొటోలే దర్శనమిస్తున్నాయి. వాస్తవంగా ఈ ఫొటోలు తొలగించాలని ఇది వరకే ఆదేశాలు అందినా సివిల్ సప్లయిస్ అధికారులు వీటిపై ఆశించిన మేర దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. ఫలి తంగా ప్రభుత్వం మారినా ఇంకా ఆ బొమ్మలు ఈ వాహనాలపై ఉండడం పట్ల ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు.

## వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించాలి




**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పని సరిగా ఈ సీజన్‌లో వ్యవసాయ శాఖ ఇచ్చే సూచనలు, సలహాలు తప్పక పాటిం చాలని మండల వ్యవసాయాధికారి ఇందిరావతి అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసే విషయంలో తమ ఇష్టానుసారంగా ఎరువులు, పురుగుమందులు వాడడం వలన మిత్ర పురుగులు కూడా మృతిచెందే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేల స్వభావం ఆధారంగా ఎరువులు, మందులు వాడుకోవాలని ఈ సందర్భంగా ఆమె రైతులకు సూచించారు. ఎంపీటీసీ సభ్యులు విజయసే నారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, వీఆర్‌వో సుగుణ, రైతులు ఉన్నారు.

## క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలి



**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో మం చంలో ఉన్న రోగులు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పడుగుపాడు ప్రాంతంలో బుధవారం ఎఫ్ఏసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వ్యాధులతో బాధపడే వారు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపితే ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా సచివాలయ పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## రాజువయ్యా.. మహారాజువయ్యా..మైనార్టీ నాయకుడు బచ్చాభాయి కి అంతిమ వీడ్కోలు



**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త :** రాజువయ్యా..... మహారాజు వయ్యా.... అంటు బచ్చాభాయికి అశేష జనవాహిని అశ్రు నయనాలతో తొది వీడ్కోలు పలికిం ది.బుచ్చిరెడ్డిపాళెం ఖాజా నగర్‌కి చెందిన టిడిపి ,మైనార్టీనాయకుడు బచ్చాభాయి గుండెపోటు తో మృతి చెందాడు.ఈవిషయం తెలుసుకొని పలువురు దిగ్భ్రాంతి చెందారు. మంచి తనానికి నిర్వచనం, నీతి నిజాయితీలకు మారుపేరు, పేద ప్రజల పక్షపాతిగా ఎంతో మంది మనన్నలు పొందిన బచ్చాభాయి మృతి చెందాడు అన్న విషయం తెలిసి ప్రజలు తండోపతండాలుగా ఆయన ఇంటి వద్దకు వచ్చి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి ఆయన కి తుది వీడ్కోలు పలికారు. రాజువయ్యా.... మహారాజువయ్యా అంటు వందలాది మంది ప్రజలు అశ్రు నయనాలతో తుది వీడ్కోలు పలికారు.మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి,పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విషయం తెలుసుకొని హైదరాబాద్‌నుండి పోన్ ద్వారా బచ్చాభాయి కుటుంబసభ్యులను పరామర్శించారు. బచ్చాభాయి కి తమతో ఉన్న అనుభందాన్ని గుర్తు చేసుకొన్నారు. అలాగే నెల్లూరు డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ విషయం తెలిసిన వెంటనే బచ్చాభాయి పార్థివదేహాన్ని సందర్శించి ఆయన

మృతికి తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. బుచ్చిరెడ్డిపాళెం ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు బచ్చాభాయి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పలువురు కౌన్సిలర్లు అన్ని పార్టీలనాయకులు బచ్చాభాయికి అంతిమ వీడ్కోలు పలికారు.

## బుచ్చి ఎంపిడిఒని సన్మానించిన దొడ్ల కోదండరామిరెడ్డి



**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ శ్రీహరిని టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి మర్యాదపూ ర్వకంగా కలిసి సన్మాని ంచారు.ఈ సందర్భంగా కోదండరా మిరెడ్డి మాట్లాడుతు దొడ్ల విజయ లక్ష్మీ ఎంపిపిగా ఉన్న సమయంలో ఆయన ఎంపిడిఒగా బుచ్చిలో పనిచేశారని మరోసారి ఆయన బుచ్చికి ఎంపిడిఒగా రావడం ఆనందంగా ఉందని అన్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో,శ్రీహరి ఎంపిడిఒగా బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముంపు ప్రాంతాలను సందర్శించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ , కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి సిబ్బందితో పలు ప్రాంతాల్లో బుధవారం సందర్శించారు. పట్టణంలోని మంగళి కట్ట జగనన్న కాలనీ, బాలకృష్ణా గిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమీషనర్ తో చర్చించారు. తక్షణమే ముంపు ప్రాంతాల ప్రజల సమస్యల్ని పరిష్కరించాలని ఆమె అధికారులను కోరారు.కాలువలు కల్వర్టులు,పూడికలు, పారిశుద్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది నాయకులు తదితరులున్నారు.

## టిట్కో నివాస ప్రజల్ని వెంటనే ఆదుకోవాలి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని మద్దూరుపాడు టిట్కో గృహసముదాయాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి బుధవారం పరిశీలించారు. వర్షపునీరు నివాసాల మధ్య నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఆయన తెలుసుకున్నారు. వెంటనే మోటార్ల ద్వారా నీటిని తొలగించి టిట్కో గృహాల వాసులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడి ప్రజలకు యుద్ధప్రాతిపదికన త్రాగునీరు, భోజనవసతి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. టిట్కో గృహసముదాయంలో నివాసితులతో ఎమ్మెల్యే మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఆర్డీఓ వంశీకృష్ణ, కమీషనర్ శ్రావణ్‌కుమార్, టిడిపి పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కళుగోళమ్మ గుడివద్ద అనపగుంటను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కావలి పట్టణ కళుగోళ శాంభవి ఆలయం సమీపంలో ఉన్న అనపగుంటను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, అధికా రులు, టిడిపి నేతలతో బుధ వారం పరిశీలించారు. అనపగుంట నీరు పొంగి పొర్లిపోవడాన్ని పరిశీలిం చారు. ఈ నీరు నివాసాల్లోకి వెళ్లకుండా చేపట్టాల్సి న చర్యలపై అధికారులకు అవగాహన కల్పించారు. ప్రజలకు ఎటువంటి కష్టాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, కమీషనర్ శ్రావణ్‌కుమార్, టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ ఎయంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు పోట్లూరు శ్రీనివాసులు, పోతుగంటి అలేఖ్య, టిడిపి, బిజెపి, జనసేన నేతలు పాల్గొన్నారు.

## కట్ట క్రింద గిరిజలకు దుప్పట్లు,పట్టలు పంపిణి చేసిన సోమిరెడ్డి



**వెంకటాచలం అక్టోబర్ 16 ప్రభాతవార్త:**మండల పరిదిలోని కసుమూరు గ్రామంలోని కట్ట క్రింద గిరిజన కుటుంబాలకు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వర్షాలు నేపద్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇళ్ల మీద కప్పుకోనేందు టార్పాలిన్ పట్టలు,దుప్పట్లను పంపిణి చేశారు.కట్ట క్రింద గిరిజలకు ప్రతి ఒక్కరికి పక్కా గృహలు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ త్వరలో ఐటిడీఏ ఆద్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రము నిర్వహించి సమస్యలు తెలుచుకోని ప్రతి గిరిజన కుటుంబాలను అందుకుంటామన్నారు.రేషన్‌కార్డు,ఆదార్‌కార్డు,ప్రతి విషయంలో మెదటి ప్రాద్యానత ఇవ్వడం జరుగుతుందన్నారు.సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న గిరిజనుల్లో మార్పు తేవడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు.గిరిజన మార్పు కోసం పారిశ్రామిక వేత్తలు వ్యాపారులతో పాటు స్నేహితుల సహకారం కూడ తీసుకుంటాం అన్నారు.ఈకార్యక్రములో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోమ్మి సురేంద్ర,కుంకాల నాగేంద్ర ప్రసాద్ లఘుసాని వెంకయ్య ప్రభాకర్‌నాయడు,బాబురావు బొర్రా శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు.న

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని 21వ డివిజన్ మనంతోపు సెంటర్ నుండి వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పర్యటించారు. వరద నీరు ఎక్కడ కూడా నిలువ లేకుండా అధికారులతో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు. గతంలో చిన్నపాటి వర్షానికి అండర్ బ్రిడ్జిల్లో నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితిని నేడు మూడు రోజులు నుండి వర్షం కురుస్తున్న ఆ పరిస్థితి లేదని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెరువులో గత నెలలోనే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో కోటి రూపాయిల వ్యయంతో కాలువలు, పూడికలు తీత పనులు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి సదుపాయాలైన ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాబోయే రెండు రోజులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 32వ డివిజన్‌లో కార్పొరేటర్ అవినాష్‌తో కలిసి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా డ్రైనేజీ కాలువలో నీళ్లు బ్లాక్ కాకుండా చూడాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

## రోడ్లపైనే చేపల పడుతున్న స్థానికులు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** నెల్లూరు నగర శివారులో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి శివారి రోడ్లు జలమయమయ్యాయి. దీంతో స్థానికులు రోడ్డు మీద ప్రవహిస్తున్న వరదనీటిలో చేపల వేట సాగిస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని బుజబుజ నెల్లూరు రోడ్డు, తల్పగిరి కాలనీ రోడ్లపై పారుతున్న వరద నీటిలో చేపలు స్థానిక ప్రజలు పడుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** కందుకూరు పట్ట ణం కోటారెడ్డినగర్‌కు చెందిన ఆలా శ్రీనివాసరావు, శ్రీదేవి కు మారుడు వివాహం బుధవారం అలావారి కళ్యాణ మండపంలో జరగగా కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర ్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నరసింహారావు



**నెల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైక్టర్‌గా తెలుగు దేశం పార్టీ నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాబి రామిరెడ్డి పదవి బాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ నరసింహారావు నగరంలోని హరినా ధపురంలో ఉన్న వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి నివాసంలో మర్యాద పూర్వ కంగా ఆయనను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చాన్ని, పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెట్లు కొమ్మలను తొలగించిన ధర్మవరం



**నెల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త - వైద్యం :** తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతున్న తరుణంలో రాజేంద్రనగర్, కుక్కలగుంట ఉయ్యాల కాలువ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌కి అంతాయం కలగకుండా అధికారులు, 47వ డివజిన్ స్థానిఉలతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు చెట్లు కొమ్మలను తొలగించారు. బుధవారం 47 డివిజన్‌లో సుబ్బారావు ఆయనతో పాటు ఆ డివిజన్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గణేష్ కుమార్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా ధర్మవరం మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి వరద నీరు సాఫీగా పారేలా చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉండాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా తడి చేతులతో ఇనుప వస్తువులను, కరెంటు తీగలను, కరెంటుకి సంబందించిన వస్తువులను తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు సూచించారు. వరదలు కారణంగా ఎటువంటి నష్టం లేకుండా చర్యలు తీసుకునేందుకు స్థానిక పరిస్థితులపై ఎప్పటికప్పుడు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగూరు నారాయణకి సమాచారం ఇస్తూ వారి ఆదేశాల ప్రకారం తక్షణమే చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలవకుంట భాస్కర్, అబ్దుల్ రెహమాన్, కోటపాటి రాజ, ముని కుమార్, సిద్దకళాచారి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌ఎంల పదోన్నతుల జాబితా విడుదల

**నెల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లాలో ఏఎన్‌ఎం గ్రేడ్-3 గా పని చేస్తున్న ఎంపీహెచ్‌లు(స్త్రీలు)లకు పదోన్నతులు కల్పించేందుకు తయారు చేసిన ప్రొవిజినల్ సీనియారిటి మెరిట్ జాబితాను విడుదల చేశామని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాని ఎస్పీఎస్ నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/నోటీస్/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఆయన తెలియజేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 18వ తేదీ సాయంత్రం 5గంటల లోపు రాతపూర్వకంగా తెలియజేయాలని ఆ తరువాత వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోపడవని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గిరిజనులను పునరావాస కేంద్రాలకు తరలింపు



**సైదాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** తుఫాన్ నేపధ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండల పరిధిలోని పాలూరు గ్రామ సమీపంలో పూరిగుడిసెల్లో నివాసముంటున్న సుమారు 20కుటుంబాలను మండల స్థాయి అధికారులు బృందమైన తహశీల్దార్ ఈ.రమాదేవి, ఎస్సై కాంతికుమార్, ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్‌లు స్థానిక నాయకులతో కలిసి ఆ ప్రాంతంలో ఉన్న పునరావాస కేంద్రానికి బుధవారం తరలించి భోజన వసతిని కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు గిరిజన కుటుంబాలు నివాసముంటున్న ప్రాంతంలోకి నీళ్లు రావడంతో ముంద జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని, అదే విధంగా తుఫాన్ తీరం దాటే క్రమంలో వచ్చే గాలులకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కీర్తిపాటి రాజశేఖరరాజు, మునియ్యనాయుడు, మస్తానయ్య, వీఆర్వో రఘు తదితరులు పాల్గొన్నారు.

## చల్లాగిరిజన కుటుంబాలకు సాయమందించండి



**జలదంకి, అక్టోబర్16, ప్రభాతవార్త:** స్థానికంగ నివాసముంటున్న చల్లా గిరిజన కుటుంబాలకు సాయ మందించాలని సిపియం మండల కమిటి తహసిల్దార్ ప్రమీల విజ్ఞప్తిచేశారు.ప్రస్తుతం వాయు గుండం ప్రభావంతో మండలంలో బారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో వారిని అన్నివిదాలఆదుకోవాలని నేతలు రావి మాల్యాద్రి,మేలంగి అంతోని,బత్తుల నరసింహంలు కోరారు. తరతరా లనుంచి గ్రామన్ని నమ్ముకొని పనులుచేసుకుంటుజీవిస్తున్న గిరిజన కుటుంబాలవారు గత మూడురోజులనుంచి వర్షాలవల్ల పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపద్యంలో బుదవారం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళి డిప్యూటి తహసిల్దార్ జులియాబాయికి వినతిపత్రం అందజేశారు.గిరిజనుల కడగండ్లను వివరించారు.తూర్పుదొరువుకట్ట,గౌరవరం మేజర్ కాలువకట్టమీద పూరిగుడిసెలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న వైనాన్ని వివరించారు.అయితే గత మూడురోజులుగవర్షాలకు పనులులేక వారు అవస్థలు పడుతున్నరని తెలియజేశారు.గతంలో ఇలాంటి పరిస్థితుల్లో అదికారులు వారు నివసిస్తున్న ప్రాంతాలలో పర్యటించి వారితో స్వయంగ మాట్లాడి ఆహారం అందించడం వంటివి చేసేవారిని అయితే నాలుగురోజులుగ వారిని పలకరించిన నాదుడేలేడని డిటి దృష్టికి తీసుకుపోయారు.కావున తక్షణమే ఆయా ప్రాంతాలను సందర్శించి స్వయంగ చూసి వారికి తగు సహాయం చేయాలని కోరారు.

## పెన్నా పొర్లుకట్టలు పరిశీలన



**కోవూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా పెన్నానది పొర్లుకట్టలను నిశిత పరిశీలన చేపట్టారు. సోమశిల జలాశయం నుంచి నీరు కూడా విడుదల అవుతున్న నేపథ్యంలో పెన్నా పొర్లుకట్టల పరిస్థితిపై ఆయన పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఎక్కడా కూడా లోతట్టు ప్రాంతాలు జలమయం కాలేదని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెన్నానది పరివాహక ప్రాంతంలో గ్రామాల్లోని ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## జోరు వర్షం

**మనుబోలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** బంగాళఖాతంలో అల్పపీడన ద్రోణి వల్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం తరచు జల్లులు కురిశాయి. మండలంలో రైతులకు ఈ వర్షం ఎంతో మేలుచేకూర్చింది. తుఫాన్ తీరం దాటే వరకు ఈ వర్షాలు జోరుగా కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. గత రెండు రోజులుగా విద్యాసంస్థలు సెలవు ప్రకటించిన సంగతి తెలిసిందే. గురువారం కూడా పాఠశాలలకు కలెక్టర్‌సెలవు ప్రకటించారు.మరో రెండు రోజులపాటు భారీవర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

## నైపుణ్యాభివృద్ధికి ఆదాని స్కిల్ డెవెలప్మెంట్ సెంటర్ కృషి సిఈవో జితిన్ త్రివేది



**ముత్తుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** నైపుణ్యాభివృద్ధికి ఆదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కృషి చేస్తుందని ఆదాని స్కిల్ డెవలప్మెంట్ సిఈవో జితిన్ త్రివేది పేర్కొన్నారు. బుధవారం కృష్ణపట్నం పోర్ట్‌లో ఆదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో పోర్ట్ సంబంధిత కోర్సులను ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జగదీష్ పటేల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జతీన్ త్రివేది మాట్లాడుతూ ఆదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కృష్ణపట్నంలో పోర్ట్ సంబంధిత కోర్సుల శిక్షణా కార్యక్రమాల ద్వారా యువతకు నైపుణ్య అభివృద్ధిలో ఆదాని స్కిల్ డెవలప్మెంట్ కృషి చేస్తుందని తెలిపారు. ఆదానీ కృష్ణపట్నం పోర్ట్ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోర్ట్, లాజిస్టిక్స్ రంగం ప్రస్తుతం విస్తృతంగా అభివృద్ధి చెందుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో యువతకు పోర్ట్ రంగంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, తద్వారా ఉజ్వల భవిష్యత్తును కల్పించుకునేందుకు వీలుగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. రబ్బర్ టైర్డ్ గ్యాంట్రీ, మెరైన్ ఇంజన్లు, మెకానికల్ సిస్టమ్, లైట్ మోటార్ వెహికల్ ఇంకా హెవి మోటర్ వెహికల్ తదితర అధునాతన కోర్సులు, మారుతున్న అవసరాలకు అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి సహాయపడుతాయన్నారు. అదే విధంగా ఈ కేంద్రం యువతకు నాణ్యమైన శిక్షణను అందించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కొత్త కోర్సులు పోర్ట్ కార్యకలాపాలకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఏకెపిఎల్ సిఈవో జగదీష్ పటేష్, సిఓఓ రాజన్ బాబు వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ప్రారంభం ద్వారా యువత సమగ్ర అభివృద్ధి సాధించాలని, కృష్ణపట్నం ప్రాంత యువతకు అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలను అందించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జి. వేణుగోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రాళ్లపాడు ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరదనీటి ప్రవాహం
- రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ



**లింగసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా బుధవారం రాళ్లపాడు ప్రాజెక్టుకు ఎగువ నుండి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. రాత్రి 8గంటల సమయంలో ప్రాజెక్టు నీటి మట్టం 12.6 అంగుళాలకు చేరింది. ఎగువ నుంచి ప్రాజెక్టులోనికి 3700 క్యూసెక్కుల నీరువచ్చి చేరుతున్నట్లు అలాగే సోమశిల ఉప్పుటేరు నుండి మరో 300 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇదే క్రమం వరద నీరు ప్రాజెక్టులోనికి వస్తుంటే గురువారానికి 14 అడుగుల పై వరకు చేరవచ్చు అని అధికారులు అంచనా వేస్తున్నారు. బుధవారం మండలంలో 97.6 శాతం వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టును సందర్శించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజః రాళ్లపాడు ప్రాజెక్టును బుధవారం సాయంత్రం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఈ సందర్భంగా ఆమె ప్రాజెక్టు వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రాజెక్టులో ఉన్న నీటి మట్టం గురించి ప్రాజెక్టు లకు వస్తున్న నీటి వివరాలను అధికారుల ద్వారా ఆమె తెలుసుకున్నారు. ప్రాజెక్టు దగ్గర ఉన్న పరిస్థితులను సోమశిల ఉత్తర కాలం నుండి వస్తున్న నీటి వివరాలను ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న క్యూ సెక్కులను సబ్ కలెక్టర్‌కు అధికారులు వివరించారు. తుఫాన్ ప్రభావం ఇంకా ఉంది కాబట్టి ప్రాజెక్టు వద్ద అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రాజెక్టు వద్ద అలసత్వం వహించకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉప్పుటేరుకు పెరిగిన వరద ప్రవాహంః పెద్దపవని గ్రామ సమీపంలో ఉన్న ఉప్పుటేరు తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగో ప్రాంతం నుంచి భారీగా నీటి ప్రవాహం రావడంతో ఉప్పుటేరు ప్రవాహం క్రమేపి పెరుగుతూ ఉండటంతో అధికారులు అప్రమమత్తమయ్యారు. అటు పోలీసులు ఇటు రెవెన్యూ యంత్రాంగం ఉప్పుటేరు మన్నేరు పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేశారు. బుధ, గురువారాల్లో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త వహించాలని అధికారులు కోరుతున్నారు.

## విజయవాడ సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం

**నెల్లూరు, అక్టోబరు16 ప్రభాతవార్త-విద్య :** ఆర్టీసీనెల్లూరు జోనల్ ఈడి గిడుగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు నేటి నుండి నెల్లూరు-విజయవాడ, విజయవాడ-నెల్లూరు రూట్స్‌లో తిరిగే సూపర్స్ లగ్జరీ బస్సులకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించటం జరిగిందని ఆర్టీసీ 1 డిపో డిఎం మురళీకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నెల్లూరు నుండి విజయవాడ వెల్లే బస్సుసు ఉదయం 4, 5, 7.30, మధ్యాహ్నం 1.30, సాయంత్రం 4, 4.30 గంటలకు నెల్లూరు ప్రదాన బస్టాంబులో అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే విజయవాడనుండి నెల్లూరు వచ్చే బస్సులు ఉదయం 11.30, మదా హ్నాం 12,30, 3.30, రాత్రి 9, 12.05, 12,30 గంటలకు విజయవాడనుండి ప్రారంభం అవుతాయన్నారు. ప్రయాణీకులు రిజర్వేషన్ సౌకర్యాన్ని వినియో గించుకుని సౌకర వ్యవంతమైన ప్రయాణాన్ని సాగించాలని ఆయన కోరారు.

## తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**చేజర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా భారీగా వర్షాలు పడుతున్న నేపద్యంలో తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ పేర్కున్నారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం చేజర్ల మండలంలోని తూర్పు కంభంపాడు గ్రామం వద్ద ప్రవహిస్తున్న నల్లవాగును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు నల్లవాగు బ్రిడ్జిపైన నీరు పారుతుండడంతో ప్రజల రాకపోకలను నిలిపివేయించారు. అలాగే పెన్నానది పరివాహప్రాంతప్రజలు రాకపోకలను నిలిపివేయించారు.అలాగే పెన్నానది పరివాహా ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలలో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. అధికారుందరు జాగ్రత్తగా ఉండి ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. నల్లవాగు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తూర్పుకంభంపాడు యనమదల,బిల్లుపాడు, కోటి తీర్థం, కాకివాయి, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే గొల్లపల్లి సమీపంలో ఉన్న పందల వాగు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.డిఎస్పి వెంట చేజర్ల ఎస్ఐ ప్రభాకర్, ఇన్‌చార్జి తహసిల్దారు మస్తానయ్య సిబ్బంది ఉన్నారు.